సక్రమంగా సర్వే జరగాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటింటి ఓటర్ల సర్వేలో ఏవిధమైన లోపాలు లేకుండా పక్కాగా నిర్వహించాలని ఈ.ఆర్.ఓ సుమబాల అన్నారు. బుధవారం స్థానికంగా పర్యటించిన ఆమె ఎన్నికల ఉప తహశిల్దార్ శ్రీహరితో కలిసి పట్టణంలో బూత్ నెంబర్లు 33, 43ల పరిధిలో, మండలంలో ముశ్చింద్ర, కేదారిపురం గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను పర్యవేక్షించారు. ప్రజా ప్రతినిధులు సర్వేను స్థానికంగా పర్యవేక్షించుకోవచ్చని, వలంటీర్ల ప్రమేయం ఉండకూడదని స్పష్టం చేసారు. అటువంటి పరిస్థితులు ఎదురైతే బి.ఎల్.ఓలుగా వ్యవహరించే సచివాలయ సిబ్బందిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ.ఆర్.ఓ పర్యటనలో ఏ.ఎస్.పేట వి.ఆర్.ఓ చూడామణి తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన కలమట

విశాలాంధ్ర-కొత్తూరు : పాతపట్నం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి, ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి. బుదవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను ప్రకాశం జిల్లా సంత నుతలపాడు యువగలం పాదయాత్ర విడిది కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజల భవిష్యత్‌కు బరోసా నియోజికవర్గంలో పార్టీ తాజా పరిస్థితులను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబుకు వివరించినట్లు ఇక్కడ మీడియాకు మజ్ ఎమ్మెల్యే కలమట తెలిపారు.

ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలో డిసిఎంఎస్ ద్వారా నూతన ఎరువుల విక్రయ కేంద్రాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు, ఇచ్ఛాపురం ఎంపిపి బోర పుష్ప, సోంపేట సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉపసర్పంచ్ వెంకటరమణ, వ్యవసాయాధికారి నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నీలమనదుర్గ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర- పాతపట్నం : ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పాతపట్నం శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి ని ఆంధ్రప్రదేశ్ మత్స్య మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు బుధవారం అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థాన పాలక మండలి ఛైర్మన్ నూలు ఈశ్వరరావు మంత్రికి ఘన స్వాగతం పలికారు.

పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత : సర్పంచ్

విశాలాంధ్ర-కవిటి: గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యనికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు సర్పంచి పూడి లక్ష్మణరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం కవిటి మేజర్ పంచాయతీ పరిధిలో గల కే కొత్తూరు గ్రామంలోని పులకల వీధిలో గడపగడపకు మన ప్రభుత్వం (జిజిఎంపి) నిధులు మూడు లక్షల రూపాయలతో నిర్మాణ పనులు చేపడుతున్న కాలువ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఈవో వీరభద్ర స్వామి, పంచాయతీ జూనియర్ సహాయకులు పి రవి కిరణ్,కవిటి ఎంపీటీసీ ప్రతినిధి టు దుద్ది ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దబొడ్డపాడు సురక్షలో గందరగోళం

అధికారులను నిలదీసిన బాధితుడు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలం పెద్దబొడ్డపాడు జగనన్న సురక్ష కార్యక్రమంలో నిలదీతలు చోటుచేసుకోవడంతో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం గందరగోళంగా తయారైంది. సీతాపురం గ్రామానికి చెందిన తమ్మినాన జయరాం నకు రేషన్ కార్డు, రైతు భరోసా రావడం లేదు. దీనిపై అధికారులను జగనన్న సురక్షలో నిలదీసారు. మీరు రైల్వే పెన్షనర్ కావడం వలనే రేషన్ కార్డుతో పాటు రైతు భరోసా రావడంలేదని జయరాంకు అధికారులు సమాధానం ఇచ్చారు. నాకు రేషన్ కార్డు, రైతు భరోసా అవసరం లేదు. కానీ నాతో పాటు ఉన్న పెన్షనర్ లకు రైతు భరోసా, రేషన్ కార్డు ఎలా అందించారని ప్రశ్నించారు. ఈ గ్రామంలోని పెన్షనర్ లకు ఒక న్యాయం నాకో న్యాయమా అని అధికారులను నిలదీసారు. ఇది రాజకీయంగా జరుగుతున్న వ్యవహారమని ఆరోపించారు. కులం చూడం, మతం చూడం అని ప్రతి మీటింగ్‌లో ఊదరకొడుతూ ఇలా వివక్ష చూపడం ఏమిటని జయరాం ప్రశ్నించారు. రాజకీయంగా తనకు అనుకూలంగా ఉన్న పెన్షనర్‌లకు రేషన్ కార్డుతో పాటు రైతు భరోసా అందిస్తున్నారని స్థానిక సర్పంచ్‌పై విరుచుకుపడ్డారు. రాజకీయంగా కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. నీబంధు వర్గానికి, అనుయాయులకు రైతు భరోసా ఇప్పించుకొని నాదగ్గరకు వచ్చే సరికి నిబంధనలా అని సర్పంచ్ ఢిల్లీరావును తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. ఇద్దరు మధ్య తీవ్ర వాదన పెరగడంతో కార్యదర్శి సనపల దామోదర్ ఇరువురుని వారించారు. ఈవిషయమై ఉపతహసీల్దార్ వాయిల పల్లి గిరిరాజ్ మాట్లాడుతూ రేషన్ కార్డులు ఇప్పుడు ఇవ్వలేదని, గతంలో జారీ చేసినన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆధార్‌కార్డు లింక్ ఉంటుందని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆధార్‌లింక్ లేకపోవడంవలన ఈ సమస్య ఉత్పన్న మైందని వివరణ ఇచ్చే ప్రయత్నం చేసారు. ఈ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పెన్షనర్‌లకు ప్రభుత్వ పథకాలన్నీ అందుతుండగా నాఒక్కరికి మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తించక పోవడంపై జయరాం అధికారులను ప్రశ్నించారు. ఈవిషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తానని డీటీ గిరిరాజ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ సిహెచ్. ఈశ్వరమ్మ, కొండపూరు సర్పంచ్ కొల్లి భాస్కరరావు, మాజీ ఎంపీటీసి ఇప్పిలి అప్పన్న, విఆర్ఓ రాణి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ చర్యల పట్ల అర్చకులు హర్షం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: రాష్ట్రంలో అర్చకుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఏపీ అర్చక సమైక్య రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మనాభ పండా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని దేవాలయాలలో గుడి గుడికి అర్చక సమాఖ్య పేరిట ఐదు లక్షలలోపు ఆలయ ఆదాయం ఉన్న దేవాలయాలను ఆ అర్చకులు తీసుకునే విధంగా వివరించే కార్యక్రమంను జిల్లా సమాఖ్య ప్రతినిధులు నిర్వహించారు. ఆలయాల ఆస్థుల పరిరక్షణ, ధూప దీప నైవేద్యం, అర్చకుల సంక్షేమమే ధ్యేయంగా జగన్ ప్రభుత్వం ఉత్తర్వులు తదితర అంశాలపై భక్తులకు అర్చకులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక శ్రీ ఉమారుద్రకోటేశ్వర స్వామి దేవాలయంలో ఏపీ అర్చక సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఆరవెల్లి శ్రీరామ్మూర్తి శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ అర్చక సమైక్య రాష్ట్ర కార్యదర్శి పద్మనాభ పండ పాల్గొని మాట్లాడారు. వంశపారంపర్యం హక్కును గత ప్రభుత్వం తుంగలో తొక్కినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చొరవతో మళ్లీ ఆ హక్కును పునరుద్ధరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్చకులు పేర్లను 43/10 రిజిస్టర్ లో నమోదు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇటీవల దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన అర్చకుల సమాఖ్య రాష్ట్ర సమావేశంలో అనేక డిమాండ్లు పరిష్కారానికి చర్యలు తీసుకొనున్నారని వివరించారు. కనీస వేతనం పదివేల నుండి రూ.15,625 వేలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదంతో సర్క్యులేర్ జారీ చేశారన్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.5వేలను రూ.10వేల రూపాయలు చేయాలని కోరినట్లు చెప్పారు. ఈ సమావేశంలో పలు దేవాలయాల అర్చకులు ,సమాఖ్య సభ్యులు గంట్ల చినరామ్మూర్తి, సంతోష్ శర్మ, పెంట శ్రీరామ్మూర్తి శర్మ, పి. శ్రీనివాసరావు , మోదుకూరి కిరణ్ కుమార్ శర్మ, కోసూరు మాధవరావు, తిరుమల చంద్రశేఖర్ శర్మ, పెంట రాజగోపాల్ శర్మ, గంధం దుర్గాప్రసాద్ శర్మ, కృష్ణారావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

జీడికి గిట్టుబాట ధర కల్పించి, ఆర్‌బీకెల ద్వారా కొనగోలు చేయాలి : వామపక్షాలు డిమాండ్

విశాలాంధ్ర-గార : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని జీడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆర్‌బికేల ద్వారా కొనుగోలు చేయాలని వామపక్ష నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి బి. శ్రీరామ్ మూర్తి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో జీడి పిక్కలు 80 కేజీల బస్తాకు రూ.16 వేలు చెల్లించి, ఆర్బికేల ద్వారా కొనుగోలు చేయాలని జిల్లా ఇంచార్జి డి ఆర్ ఓ మురళి కృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడి రైతులకు గిట్టుబాటు ధర లేక తీవ్రమైన దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం దళారీల పక్షాన ఉంటారా లేదా రైతుల పక్షం ఉంటారా ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. జీడి రైతులు ఇబ్బందులు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర పైన అర్బికేలు కొనుగోలు పైన టిడిపి తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జీడిపప్పు ధర ఆకాశాన్ని అంటుతుంటే జీడి పిక్కధర పాతాలానికి చేరుతుందన్నారు. ప్రభుత్వం అండతో జీడి యాజమాన్యాలు సిండికేట్‌గా మారి తక్కువ ధర ఇచ్చి జీడి రైతులను దోసుకుంటున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విత్తునుండి విక్రయం వరకు ఆర్బికేలు ద్వారా కొనుగోలు చేస్తామని ప్రగల్భాలు పలికిన నేపథ్యంలో జీడి పిక్కలు ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. 2019లో జీడి 80 కేజీలు పిక్కలు బస్తా రూ.14వేలకు కొనుగోలు చేసేవారని, నేడు 7000 రూపాయలకు ధర పడిపోయిందని,దీంతో రైతాంగం తీవ్ర దోపిడీకి గురవుతుందనే విషయం అర్థమవుతుందని వారన్నారు. మంత్రి అప్పలరాజు జీడి గిట్టుబాటు ధరపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధర పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటన చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. 80 కేజీలు జీడిపిక్కలకు రూ.16వేలకు, జీడి పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని, కేరళ తరహాలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, జీడి రైతులకు రుణాలు ఇవ్వాలని, స్థానిక రైతుల నుండి పిక్కల కొనుగోలు పూర్తయిన తరువాత విదేశీ పిక్కల దిగుమతికి అనుమతించాలని, జీడి పండే ప్రాంతాలలో జీడి అభివృద్ధి బోర్డులు ఏర్పాటు చేసి జీడి పంటను ప్రోత్సహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీడి రైతుల పోరాటానికి తమ సంపూర్ణ సంఘీభావం తెలియజేశారు. జిల్లా ఇంచార్జి డిఆర్‌ఒకి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన భరోసా కల్పించినట్లు వారు తెలిపారు.

దేశరక్షణకు ఆర్మీలో చేరండి

- ఇండియన్ ఆర్మీ కాలింగ్ సేవలు అమోఘం
- ఏఎస్‌పి టిపి విఠలేశ్వరరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : భారతమాత ముద్దుబిడ్డలుగా నేటి యువత ఆర్మీలో చేరి దేశానికి సేవ చేయాలని శ్రీకాకుళం జిల్లా ఎఎస్‌పి టి.పి.విఠలేశ్వరరావు పిలుపునిచ్చారు. నగరంలోని బ్యాంకర్స్‌కాలనీలో ఉన్న ఇండియన్ ఆర్మీ కాలింగ్ క్యాంపస్‌లో దాని వ్యవస్థాపకులు బి.వి.రమణ సారధ్యంలో బుధవారం కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం న్యూ బ్లడ్ బ్యాంకు వారు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎఎస్ పి విఠలేశ్వరరావు మాట్లాడుతూ 1999 ఏప్రిల్ లో దేశ సరిహద్దులో జరిగిన కార్గిల్ పోరులో సుమారు 500 మంది సైనికులు తమ ప్రాణాలకు పణంగా పెట్టి పోరాటం చేశారన్నారు. 1999 జూలై 26న, భారత సైన్యం తమ తెలివైన వ్యూహంతో పాకిస్తాన్ దళాలు, తీవ్రవాదులు ఆక్రమించిన కార్గిల్‌లోని అన్ని సైనిక పోస్టులను తిరిగి స్వాధీనం చేసుకుందని వివరించారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూలై 26న ఆర్మీ విజయవంతమైన మిషన్ (ఆపరేషన్ విజయ్ అని పిలుస్తారు) గౌరవార్థం కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటున్నా మని వివరించారు. మన దేశాన్ని రక్షిస్తూ కార్గిల్‌లో అమరులైన వీర జవానులు అందరికి కార్గిల్ విజయ్ దివస్ సందర్భంలో శ్రద్ధాంజలి ఘటించారు. ప్రముఖ గైనిక్ వైద్య నిపుణులు దానేటి శ్రీధర్ ముందుగా లైబ్రరీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ సైనికుల సేవలను భారతదేశం ఎప్పటికీ మరిచిపోదని, వారి త్యాగాలను మనం స్మరించుకొంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో హారికా కనస్ట్రక్షన్ అధినేత హారికా ప్రసాద్, ఇంటాక్ ప్రతినిధి వి.జగన్నాధనాయుడు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు,స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు, తైక్వాండో శ్రీను, సంఘసేవకులు మంత్రి వెంకటస్వామి, ఇండియన్ ఆర్మీ మేజర్ సుబేదార్ డి. విష్ణుమూర్తి, సబార్డినేటర్ రవికుమార్, ఎస్‌ఐ ప్రవల్లిక, కొల్లి విశ్వనాథం, రోటరీ క్లబ్ అధ్యక్షులు గీతా శ్రీకాంత్, గ్రీన్ సిటీ అధ్యక్షులు మణిశర్మ, గురుగుబిల్లి నాగరాజు,స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధి గొర్లె వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లాలో వివిధ రంగాల్లో సామాజిక సేవలు అందిస్తున్న పలువురు సేవామూర్తులకు అదనపు ఎస్పీ చేతులమీదుగా సత్కరించారు.

ఘనంగా కార్గిల్ దివాస్

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూలు ఆవరణంలో కార్గిల్ దివాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిటి కి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి బతకల ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆర్మీ జవాన్ ప్రసాద్ మాట్లాడుతూ అన్ని సేవల కన్నా దేశం యొక్క సేవ చేయడం ఎంతో గర్వంగా ఉందని విద్యార్థులు అందరూ ఇప్పటినుంచే దేశ సేవకు అంకితం కావాలని తద్వారా భవిష్యత్తు మంచి బాటలో నడవాలని అన్నారు.కార్గిల్ ప్రాంతం అక్కడ ఉన్న సమస్య ఏ సందర్భంలో కార్గిల్ సమస్య గురించి పోరాటం జరిగిందో ప్రసాద్ విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఆర్మీ ఉద్యోగి ప్రసాద్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా పాఠశాలలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్న బి జయకృష్ణ కు మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి,ప్రధానోపాధ్యాయులు బి మల్లేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ధనుంజయ మజ్జి మాట్లాడుతూ 1999లో భారత్, పాకిస్తాన్ల మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో పాల్గొని

అవయవాలు కోల్పోయి పాఠశాల విద్యాశాఖలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్న జయకృష్ణ విద్యాశాఖకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది కే.జానకిరావు, యు.గిరిబాబు, పి బి కే శర్మ,టీ. రాధిక, బి.అరుణ్‌కుమారి, టీ.జ్యోతి కుమారి, జి.ప్రకాష్, దీనారావు, స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జల జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలి

- నియోజకవర్గానికి 182 వాటర్ ట్యాంకులు మంజూరు
- నిర్మాణానికి అవసరమయ్యే స్థలాలను గుర్తించాలి
- రెవెన్యూ అధికారులకు సభాపతి తమ్మినేని ఆదేశం
- ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా పనులు కొనసాగుతున్నాయని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఇంటింటా కుళాయిలు ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు వాటర్ ట్యాంకులు నిర్మాణాలను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులతో తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెజెయం పథకంలో భాగంగా నియోజకవర్గానికి 157 కోట్ల నిధులతో ప్రతి గ్రామంలోనూ పనులు మంజూరయ్యాయన్నారు. వీటిలో ఎన్ని పూర్తయ్యాయో సభాపతి సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలినవి కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి నిల్వల కోసం వాటర్ ట్యాంకులు నిర్మాణానికి అవసరమ య్యే ప్రభుత్వ స్థలాలను రెవెన్యూ శాఖ అధికారులు గుర్తించా లన్నారు. గ్రామాల్లో రెవెన్యూ అధికారులు గుర్తించబడిన స్థలాల్లో, వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో 182 వాటర్ ట్యాంకుల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయన్నారు. ఆముదాలవలస మండలానికి 47, సరు బుజ్జిలి మండలానికి 43, బూర్జ మండలానికి 52, పొందూరు మండలానికి 40 వాటర్ ట్యాంకులు మంజూరు అయ్యా యన్నారు. వీటి నిర్మాణాల విషయంలో రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ వెంకటరమన్, అర్ డబ్యు ఎస్ డిఈఈ సూర్యనారాయణ, నాలుగు మండలాల ఏఈలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

తాడివలసలో ప్రారంభమైన ఇంటింటి ఓట్ల సర్వే

విశాలాంధ్ర-పొందూరు : మండలం తాడివలస గ్రామంలో 5 రోజుల తరువాత ఇంటింటి సర్వే ప్రారంభమైంది. వాస్తవానికి ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు ఈ నెల 21 నుంచి సర్వే తప్పనిసరిగా ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ సాంకేతిక కారణాలు చూపుతూ 5 రోజు లు బిఎల్వోలు సర్వే నిర్వహించలేదు. ఈ విషయం తహసీల్దార్ పి. వేణుగోపాలరావు దృ ష్టికి రావడంతో సాంకేతిక సమస్యలను పరిష్కరించుకుని వెంటనే సర్వే ప్రారంభించాలని ఆదేశించారు. దీంతో గ్రామ బిఎల్వోలు బుధవారం నుంచి సర్వే ప్రారంభించారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు ధర్మాన శ్రీకారం

విశాలాంధ్ర-జలుమూరు : ఇంటింటికి కుళాయిల ద్వారా ప్రతి గడపకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జలుమూరు మండలం వెలిసుదలో రూ.13.90 లక్షలతో చేపడుతున్న జల జీవన్ మిషన్ పనులను ఆయన ప్రారంభించారు. అలాగే అనంతరం వెలిసుధలో మండల ప్రజా పరిషత్ నిధులతో అభివృద్ధి చేసిన చెరువు గట్టు, మెట్ల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

వైసీపీ ప్రభుత్వం రైతు పక్షపాతి : ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : వైసీపీ ప్రభుత్వం రైతు పక్షపాతని, రైతు ప్రయోజనాలు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం పల్లిసారధిలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ పోతనపల్లి కుసుమ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. రైతు భరోసా అందించడం ద్వారా రైతుల్లో ఆత్మ స్థైర్యం పెరిగింది అన్నారు. అందరికీ అన్నీ ఇవ్వాలనేది వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా సాంకేతిక కారణాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందనట్లయితే అటువంటివారి సమస్యలు పరిష్కరించి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష ఉద్దేశం అన్నారు. కౌలు రైతులకు 11 నెలల కాల పరిమితితో అర్హత పత్రాలు అందించడం గొప్ప విజయం అన్నారు. కౌలు రైతులకు బ్యాంకు రుణాలు పొందే అవకాశం జగనన్న ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి. అప్పలస్వామి, ఈఓపిఆర్ డి డిక్కల తిరుమలరావు, మాజీ సర్పంచ్ పోతనపల్లి ధర్మారావు, సర్పంచ్ ప్రతినిధి పోతనపల్లి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

గాయత్రికి నాక్ (ఏ ప్లస్) గ్రేడ్ ధ్రువపత్రం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: బెంగళూరుకు చెందిన జాతీయ అక్రిడిటేషన్ సంస్థ గాయత్రి కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాలకు నాక్ గుర్తింపు కోసం పంపిన బృందం గత మే నెలలో తరగతి గదులు, లాబ్స్, జిమ్, నీటి వసతి, హాస్టల్, మెస్, సోలార్ ప్లాంట్, బోధన, బోధనేతర, ఆఫీస్ వంటి అంశాలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేసిన అనంతరం కళాశాలకు ఏ ప్లస్ గ్రేడ్ గుర్తింపును అందజేశారు. అధికారికంగా ధ్రువపత్రంను నాక్ బెంగళూరు కార్యాలయం కళాశాలకు పంపినట్టు ప్రిన్సిపాల్ డా. పులఖండం శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాసంస్థల అధినేత జి. వి. స్వామినాయుడు దానిని అధ్యాపక, అధ్యాపకేతార బృందానికి చూపి, అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ సంయుక్త, కరస్పాండెంట్ రంగారావు, ఐ.క్యూ. ఏ. సి. సమన్వయకర్త డా. మార్తండ కృష్ణ, వివిధ అనుబంధ విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ హామీపై ఎండీయు ఆపరేటర్లు హర్షం

విశాలాంధ్ర-అరసవల్లి : ఎండియు ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాలశాఖ కమిషనర్ అరుణ్‌కుమార్ హామీ ఇవ్వడంపై ఎండియూ ఆపరేటర్ల యూనియన్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రౌతు సూర్యనారాయణ. అధ్యక్షుడు కిషోర్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం సాయంత్రం విజయవాడలో కమిషనర్‌కు ఎండియూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతూ ఎండియూ ఆపరేటర్ల యూనియన్ రాష్ట్ర నాయకులు వినతి పత్రం అందజేసి, వారి సమస్యలను కమిషనర్‌కు వివరించారు. ఆయన స్పందిస్తూ ఇప్పటివరకు చనిపోయిన 58 ఎండియు ఆపరేటర్లకి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇచ్చేలా సంబంధిత మంత్రి, సీఎంల దృష్టికి తీసుకెళ్తానని, అలాగే డబల్ తంబును కాకుండా సింగల్ తంబు విధానాన్నిఅమలయ్యే చర్యలు చేపడతామని తెలిపారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రౌతు సూర్యనారాయణ, కిషోర్ లు మాట్లాడుతూ కమిషనర్ తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించడంతో పాటు పరిష్కారానికి చర్యలు చేపడతామని హామి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ట్రెజరర్ సాంబశివరావు, ఇతర జిల్లా ప్రతినిధులు తోట కుమార్, మన్మథ, అరవింద్, సుధాకర్, హేమంత్, వెంకట్, విశ్వ, రామాంజనేయులు, చిరంజీవి, సునీల్, 26 జిల్లాల ప్రతినిధులు ఉన్నారు.

వందరోజుల పని దినాలు కల్పించాలి : ఏపీడి అమ్మినాయుడు

విశాలాంధ్ర-కవిటి: ఉపాధి హామీ వేతనదారు లకు 100 రోజుల పనిదినాలు కల్పించాలని ఏపీడి అమ్మి నాయుడు సూచించారు.ఈ మేరకు బుధవారం మండల మహిళా సమైక్య భవనంలో క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడి అమ్మినాయుడు మాట్లాడుతూ మండలంలోని జాబ్ కార్డు కలిగి ఉన్న చిన్న సన్నకారు రైతులకు మునగ సాగుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. మండలంలో 7 ఎకరాలు మునగ సాగు చేసేందుకు అర్హులైన రైతులకు ఎంపిక ప్రక్రియ చేపట్టాలని తెలిపారు.రూఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులను పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, ఏపీవో భాస్కరరావు, టి ఏ శ్యాంసుందర్, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ సమృద్ధి కేంద్రాలతో రైతులకు ఉపయోగం

విశాలాంధ్ర-టెక్కలి: ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు' దేశవ్యాప్తంగా నేడు 6,500 స్థానాల్లో ప్రారంభిస్తున్నట్లు టెక్కలి నియోజకవర్గం నాయకులు డా. హనుమంతు ఉదయ్ భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు ఖరీఫ్, రబీ సీజన్లో వ్యవసాయానికి అవసరమైన సామగ్రి, ఎరువులు మొదలైనవి ఒకే ప్రాంతంలో దొరకక రైతు సమకూర్చుకోవడం కష్టంగా వున్నందున మోదీ తీసుకున్న ఈ బృహత్తర నిర్ణయం దేశవ్యాప్తంగా 66 వేల కేంద్రాలు నెలకొల్పగా ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 3566 కేంద్రాలు ఏర్పాటు చేశారని. శ్రీకాకుళం జిల్లాలో 144 నెలకొల్పగా టెక్కలి నియోజకవర్గం లో 13 సమృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేశారు అని తెలిపారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మన్ యోజన' పథకం క్రింద 14వ విడత నిధులు నేడు ప్రధాన మంత్రి విడుదల చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి ప్రసంగాన్ని వినవలసిందిగా సూచించారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో మెరుగైన వైద్యం

విశాలాంధ్ర-జలుమూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాల్లో గ్రామీణ ప్రాంత రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అచ్యుతాపురం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సుజాత అన్నారు. జలుమూరు మండలం శ్రీముఖలింగం ఎస్సీ కాలనీలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 83 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశామన్నారు.

సబ్ డివిజన్‌లో 5188 జగనన్న ఇళ్లు పూర్తి

విశాలాంధ్ర-పలాస : నియోజకవర్గం పరిధిలో 10, 947 జగనన్న ఇల్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 5188 ఇల్లు పూర్తి చేయడం జరిగిందని పలాస హౌసింగ్ డిఈఈ రెడ్డి అనంతరావు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లుతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలో 69 జగనన్న లేఅవుట్ లో 4718, హౌసింగ్ కు సంబంధించి 6229 మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. జులై నెల నాటికి 82 శాతం ఇల్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. జగనన్న లే అవుట్ లో ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకు ఇంటి ముందు ఇంకుడు గుంతలు తవ్వకొనేందుకు రూ. 6వేలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వ హౌసింగ్ మంజూరై ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించకపోతే అటువంటి లబ్ధిదారులకు రూ. 12 వేలు మంజూరు చేస్తామని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇళ్ళు నిర్మించుకున్న లబ్ధిదారుల సర్వే చేయాలని, గతంలో ఇళ్ళు లేనప్పుడు ఏలా ఉన్నారు..? ఇళ్ళు నిర్మించుకున్న తర్వాత ఏలా ఫీల్ అవుతున్నారో..? వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో ఎన్ రమేష్ నాయుడు, పలాస హౌసింగ్ ఏఈ డొక్కా వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

భూనష్ట పరిహారం ఇస్తేనే కాలువ పనులు

- అధికారుల ముందు గళమెత్తిన కాలువ రైతులు

విశాలాంధ్ర-పొందూరు : మడ్డువలస కాలువ త్రవ్వకాలలో కోల్పోయిన తమ భూములకు ఆర్‌ఆర్ చట్టం ప్రకారం పరిహారం అందించేంతవరకు కాలువ తవ్వకాలు పనులను అడ్డుకుంటామని వీఆర్ గూడెం, వావిలపల్లిపేట గ్రామరైతులు అధికారులకు తేల్చి చెప్పారు. కాలువ త్రవ్వకాలను అడ్డుకుంటున్న నర్సాపురం, వీఆరూడెం, వావిల పల్లిపేట రైతులతో బుధవారం రెవెన్యూ, మడ్డువలస, భూసేకరణ అధికారులు సమావేశం నిర్వ హించారు. నర్సాపురం రైతులు తమకు ఇచ్చిన నష్టపరిహారం చాలా తక్కువని దానిని పెంచేవరకు పని అడ్డుకుంటామని చెప్పగా పరిహారం ఒకసారి తీసుకున్న తరువాత పెం చడం జరగదని దానిపై నిర్ణయం తీసుకునే అధికారం అధికారులకు ఉండదని తహసీ ల్దార్ పప్పల వేణుగోపాలరావు, మడ్డువలస డీఈ నాగేశ్వరరావు చెప్పారు. వీఆర్గూడెం. గ్రామంలో 15 మంది రైతులకు, వాచిలపల్లిపేట గ్రామంలో 5 మంది రైతులకు పరిహారం అందకపోవడంతో రైతులు పనులు అడ్డుకోవడంతో రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తారు. పరిహారం తమకు అందించిన తరువాతే పనులు ప్రారంభించాలని బలవంతగా పనులు ప్రారంభించాలని చూస్తే ఎంతవరకైనా వెళతామని రైతులు హెచ్చరించారు. దీం తో సమావేశం వాయిదా వేస్తారు.

పశుగ్రాసాల వల్ల పాల దిగుబడి పెరుగుతుంది

-పశువైద్య జిల్లా సంచాలకులు డాక్టర్ కిషోర్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : నాణ్యమైన పశు గ్రాసాలు పండించి శాస్త్రియ పద్దతులలో పశువులకు మేపినట్లయితే అధిక పాల ఉత్పత్తి పెరుగుతుందని జిల్లా పశువైద్య సంచాలకులు డాక్టర్ ఎం. కిషోర్ అన్నారు. పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం మండలంలోగల సౌడాం రైతుభరోసా కేంద్రం వద్ద పాడిరైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన పాడిరైతులకు ఉద్దేశించి మాట్లాడారు. శాస్త్రియ పద్దతులలో పశువులకు పశుగ్రాసాలు పండించి మేపినట్లు అయితే పశువులకు సులభంగా జీర్ణం అవుతుందని, కాల్షియం, బాస్వరం వంటి ఖనిజ లవణాలు మరియు ఎండిఇ వంటి విటమిన్లు మెండుగా ఉంటాయని అలాగే మాంసకృత్తులు, పిండి పదార్థాలు, కొవ్వుపదార్థాలు అధికంగా లభ్యం అవుతాయని ఆయన తెలిపారు. పశుగ్రాస విత్తనాలను సబ్సిడీ రూపంలో ఆర్‌బీకెలలో ప్రభుత్వం అందజేస్తుందని రైతులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి పశువైద్య ఉప సంచాలకులు డాక్టర్ వి. జయరాం, కోటబొమ్మాళి సహాయకులు ఎం.లోకనాథం, పశువైద్యాధికారులు డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, ఎం. ప్రజ్ఞ, కె.వెంకటేష్, పశువైద్య సిబ్బంది పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

వంశధార శుద్ధ జలం ద్వారా కిడ్నీ వ్యాధికి చరమ గీతం

విశాలాంధ్ర-హిరమండలం : సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఉద్దానం తాగునీటి ప్రాజెక్టును వచ్చేఆగస్టు నెలలో ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు బుధవారం పేర్కొన్నారు. హిరమండలం వద్ద ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు పనులను జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ, పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎమ్మెల్సీ నర్తు రామారావులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. జిల్లాలో కిడ్నీ వ్యాధికి చరమగీతం పాడాలన్న ఉద్దేశంతో వంశధార జలాలను ఉద్దానం ప్రాంతంలోని పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని ఏడు మండలాల పరిధిలో 809 గ్రామాల ప్రజలకు ప్రతి ఇంటికీ శుద్ధ జలాలు అందించాలని ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు కోసం రూ.700 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందేనన్నారు. ఈపనులు దాదాపుగా పూర్తయినట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ఉద్దానం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగానే పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలకు కూడా ఇంటింటి కుళాయిలు ద్వారా శుద్ధ జలాలను అందించాలనే ఉద్దేశంతో కూడా రూ 265 కోట్లు జగనన్న మంజూరు చేసారని ఎమ్మెల్యే తెలిపారు. ఈసందర్భంగా హిరమండలం రిజర్వాయర్ నుంచి వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ కు అధికారికంగా ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశధార ప్రాజెక్టు ఎస్ ఈ డోల తిరుమలరావు, ఈఈ ఎం వెంకటరమణ, డిఈఈ మధుసూదనరావు, తహశీల్దార్ బి మురళీ మోహన్, వైకాపా మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ. పీఏసీఏస్ చైర్మన్ అందవరం సురేష్, వైస్ ఎంపిపి ప్రతినిధి వంగపల్లి

బీసీ రిజర్వేషన్లు మాకు కల్పించండి

విశాలాంధ్ర-సోంపేట : కేంద్ర జాబితాలో అమలవుతున్న బిసి రిజర్వేషన్లును శ్రీకాకుళం జిల్లాలో నివశిస్తున్న కళింగ వైశ్య, సొండి, శిష్టకరణ, అరవ కులస్తులకు అమలు చేయాలని కోరుతూ ఆయా సంఘాల ప్రతినిధులు బోయిన గోవిందరాజులు, టి.వి.రమణ, డబ్బీరు శ్రీనివాస్, కిరణ్, ఆర్.కె.విశ్వనాథ చౌదరి, బి.రాజారావు, రత్నాల శ్రీనివాసరావులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు న్యూఢిల్లీలో పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అలాగే కేంద్ర వెనుకబడిన వర్గాలు సామాజిక అభివృద్ధి చైర్మన్ సంత్‌రాజ్ గంగారాంలను బుధవారం కలిసి వినతిపత్రాలను అందజేశారు. రిజర్వేషన్ల అంశాలపై చైర్మన్‌తో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదికలు అందిన వెంటనే కేబినేట్‌కు పంపించి రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేస్తామని చైర్మన్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నోటీసు బోర్డులలో జీరో వడ్డీ జాబితాలు : ఏ.పి.ఎం. కూర్మారావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: మహిళా స్వయం శక్తి సంఘాలకు ప్రభుత్వం పంపిణీకి సిద్ధంగా ఉన్న, జీరో వడ్డీ నాలుగవ విడత అర్హుల జాబితాను అన్ని గ్రామ వార్డు సచివాలయాల్లో లబ్ధిదారుల సమాచార నిమిత్తం నోటీసు బోర్డులో ఉంచుతున్నట్లు వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మా రావు తెలిపారు. గతంలో మూడు విడతలు వడ్డీ రాయితీ మంజూరు చేయడమైనది. ఈ నెలాఖరు లోగా నాలుగవ విడత వడ్డీ రాయితీ పంపిణీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నారని తెలియజేశారు. ఆమదాలవలస మండ లంలో 1114 సంఘాలకు ఒక కోటి 52 లక్షల రూపాయలు అర్హత మేరకు సంఘాల ఖాతాలకు జమ కాబోతున్నట్లు వివరించారు. మండల పరిధిలోగల 19 సచివాలయాల్లోనూ అర్హతగల సంఘాల జాబితాను అందు బాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామ సంఘం వి.వో.ఏ.లు సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ రథసారథి జగన్

వాలంటీర్లపై నోరు పారేసుకున్న పవన్‌ను వెంటాడండి

రాష్ట్ర మంత్రి డాక్టర్ అప్పలరాజు

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు : పార్టీలు,కులాలు, మతాలు చూడకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ రథసారథి గా నిలుస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం పల్లిసారధిలో ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ అందరికీ అన్నీ అనే నినాదం తో పాలనలో సరికొత్త పుంతలు తొక్కిస్తూ, యావత్తు దేశం సంక్షేమం కోసం మన రాష్ట్రం వైపు చూసిన ఘనత సిఎం జగన్ కే దక్కుతుంది అన్నారు. ఉద్దానం లో కిడ్నీ బాధితుల కోసం పలాసలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, తాగునీటి కోసం రూ. 700 కోట్ల తో శుద్ధి జల ప్రాజెక్టు లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. వచ్చే నెలలో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ రెండు ప్రాజెక్టు లు ప్రారంభోత్సవం జరుపుకుంటాయి అన్నారు. అంతటి సంక్షేమం అందిస్తున్న సిఎం జగన్ ను ప్రతిపక్షాలు దూషించడం దారుణం అన్నారు. ఇటువంటి వారికి ఓటు ద్వారా వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి అన్నారు. వాలంటీర్లు తక్కువ వేతనంతో సేవలు అందిస్తుంటే వారిపై జనసేన అధినేత పవన్ నోరుపారేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. చంద్రబాబు జన్మభూమి కమిటీల ద్వారా రాష్ట్రాన్ని నిలువునా దోచుకున్న సంగతి ఎవరూ మరిచిపోలేదు అన్నారు. నియోజకవర్గంలో గౌతు కుటుంబం చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. గౌతు కుటుంబ పాలనలో నియోజకవర్గాన్ని ఎటువంటి అభివృద్ధి లేక గాలికి వదిలేసి ఇప్పుడు అభివృద్ధి చేస్తామని వస్తే ఎవరూ నమ్మే పరిస్థితి లో లేరన్నారు. మహిళల ఆత్మ గౌరవం కోసం సంక్షేమ పథకాలు బటన్ నొక్కి నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు డబ్బులు జమ చేస్తే ప్రజలను సోమరులను చేస్తున్నారని గగ్గోలు పెట్టిన చంద్రబాబు నేను సంక్షేమ పథకాలు ఇస్తానని కొత్త డ్రామాలకు తెర తీసారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, సర్పంచ్ పోతనపల్లి కుసుమ, మాజీ సర్పంచ్ పోతనపల్లి ధర్మారావు, సర్పంచ్ ప్రతినిధి పోతనపల్లి హేమంత్, తామాడ ఈశ్వరరావు, వైసీపీ అధ్యక్షుడు వి. గురయ్యానాయుడు, పిఎసిఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు, సచివాలయ కోఆర్డినేటర్ వడ్డి కరుణాకర్, సర్పంచ్ లు అట్టాడ గోపి, నర్తు లక్ష్మినారాయణ, పిట్ట గీత, గూడ ఈశ్వరరావు, మాజీ ఎంపీటీసి ఇరోతు హేమంతరాజు, బగాది శ్రీకాంత్, దువ్వాడ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-పలాస : మణిపూర్ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బిరెన్ సింగ్ భాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సవర జగన్నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పలాస జూనియర్ కళాశాల నుంచి కాశిబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ వరకు మణిపూర్ ఘటనపై గిరిజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లరి మూక లతో నిండిపోయిన మణిపూర్ రాష్ట్రాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలన్నారు. మణిపూర్ లోని ఆదివాసులకు రక్షణ కల్పించాలని అత్యాచారం చేసిన దోషులను బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రాన్ని కాపాడలేని ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామాచేసి రాష్ట్ర ప్రజలకు బహిరంగా క్షమాపణలు చెప్పాలన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడాలని, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఏఈఎఫ్ పలాస మండల అధ్యక్షుడు పి ఈశ్వరరావు, మందస ఆదివాసీవికాస పరిషత్ కార్యవర్గ సభ్యులు సవర విజయ్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ మదన్ మోహన్, కౌన్సెలర్ సవర సోమేశ్వరరావు గిరిజన నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కౌసల్యాపురంలో షాప్ ప్రారంభం

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం కౌసల్య పురం గ్రామంలో విన్ ప్రో లైఫ్ షాపును పాతపట్నం నియోజకవర్గం నాయకులు విద్యావేత్త సిరిపురంతేజేశ్వరారావు బుధవారం ప్రారంభించారు ఆరోగ్యకరమైన పంటలకు సేంద్రియ ఎరువులు రైతులు వాడాలని ఈ సందర్భంగా మాట్లాడిన సిరిపురం అన్నారు. రైతులను ఈ విషయంలో ప్రత్సహించదానికి గ్రామీణ ప్రాంతాల్లో యువకులు ముందుకొచ్చి సంప్రదాయ ఎరువులును రైతులకు అందు బాటులో ఇలాంటి సేంద్రియ ఎరువుల షాప్‌లు ఏర్పాటు చెయ్యడం ఆసరం అని సిరిపురం అన్నారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వహకులు సిపాన అశోక్ వైసిపి నాయుకులు సంతోష్, సిరిపురం మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

చూపర్లను అకట్టుకున్న ఇంద్ర ధనస్సు

విశాలాంధ్ర -కోటబొమ్మాళి : మండల కేంద్రంలో బుధవారం వెలసిన ఇంద్రధనస్సు చూపర్లకు అకట్టుకుంది.బంగాళ ఖాతంలో అల్పపీడనం కారణంగా ఏర్పడిన ఇంద్రదనస్సును పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు ఈ ఇంద్ర ధనస్సును తిలకించారు. ముఖ్యంగా చిన్నారులు ఇంద్ర ధనస్సును చూసి సంతోషం వ్యక్తం చేశారు.

చెన్నైలో మృతి చెందిన మత్స్యకారుడు కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం ఇసకలపాలెం గ్రామానికి చెందిన కోనేరు లోకేష్ అనే మత్స్యకారుడు వలస కార్మికుడుగా చెన్నై వెళ్లి అక్కడ మృతి చెందాడని ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర మత్స్యశాఖ మంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అనుమానా స్పదంగా మృతి చెందిన ఈ ఘటనపై పోలీసు దర్యాప్తు జరిపించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గం జనసేన పార్టీ కన్వీనర్ దాసరి రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.

వినాయక మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సిరిపురం

విశాలాంధ్ర -పాతపట్నం : స్థానిక పాతపట్నం మండలంలో శ్రీ వినాయక మెడికల్స్ ప్రారంభోత్సవంలో అతిథిగా పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు పాల్గొన్నారు. ఆయనతోపాటు సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, పైల భాస్కరరావు లింగాల వెంకటకృష్ణ పడాల రాజారావు మరియు మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలంలో ఖాళీగా ఉన్న స్థానాల్లో ఎంపికైన వలంటీర్లుకు, టెక్కలి నియోజకవర్గము సమన్వయకర్త దువ్వాడ వాణి శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులుతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాలకు చెందిన వైకాపా నాయకులు ఉన్నారు.

యువతరం సేవా సమితి వితరణ

విశాలాంధ్ర -నందిగాం : మండలం జల్లపల్లి గ్రామానికి చెందిన నవీన్ కటింగ్ షాప్ లో పనిచేస్తుంటాడు. ఈయనకు భార్య పిల్లలు ఉన్నారు. భార్య భవానికి ఈ మధ్యకాలంలో పాప పుట్టి చనిపోయింది. ఆరోగ్యం బాగోలేక హాస్పిటల్ కి వెళ్ళగా బ్లడ్ టెస్ట్ అనంతరం రెండు కిడ్నీలు ఇన్ఫెక్షన్ అయ్యిందని డాక్టర్లు చెప్పారు. ఇది తెలుసుకున్న యువతరం సేవా సమితి ఇన్చార్జి కర్ని నారాయణ టీం స్పందించి ఇప్పిలి భవాని కి రూ. 12వేలు చెక్ రూపంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువతరం అధ్యక్షుడు చింత మురళి, ఇన్చార్జిల కర్ని నారాయణరావు, కర్నూల్ లింగరాజు, గాడి అఖిల్ కోడి నిహల్, పోలాకి వంశీ, దున్న జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే

- నిలిచిపోతున్న వర్షంనీరు
- ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : నాలుగు చినుకులు పడితే చాలు రోడ్లు చిత్తడిగా మారిపోతున్నాయి. ఏ గ్రామంలో చూసిన ఇదే పరిస్థితి, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లుపైనే వర్షంనీరు, మురికినీరు పొంగి ప్రవహిస్తున్నాయి. బురదగా మారిన రోడ్లపై రాకపోకలకు ప్రజలు, స్కూలకు వెళ్లిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులుగా అడపదడపా కురుస్తున్న వర్షంకు మండలంలో గల బాపన్నపేట, ఉప్పరపేట గ్రామాల నుంచి హరిశ్చంద్రపురం గ్రామానికి వేళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది రోడ్డు బురగా మారడంతో జారిపడిపోతున్నామని హరిశ్చంద్రపురం పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఆదికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. అలాగే మండలంలో ఉన్న గ్రామీణ రహదారుల అస్తవ్యస్థంగా మారాయి. రోడ్లు ఛిద్రమై ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. మండల పరిధిలోని యలమంచిలి, గురువెల్లిపేట నూకపేట, తలగానీపేట, వెంకన్నపేట, కస్తూరిపాడు, కురుదు, దంత, పాకివలస గ్రామాలకు వెళ్ళే రహదారుల్లో ప్రయాణించేందుకు ప్రజలు భయపడుతున్నారు. వింజాంపాడు, బడ్డిపేట, హరిశ్చంద్రపురం, నిమ్మాడ నుంచి పిరియాగ్రాహం గ్రామాల మధ్య రహదారి పొడువునా రోడ్డు కోతకు గురై రాళ్ళు బయటకు వచ్చాయి. అలాగే కన్నేవలస నుంచి చుట్టుగుండం, కోటబొమ్మాళి నుంచి నూకపేట, లఖందిడ్డి నుంచి రాయిపాడు గ్రామస్తుల బాదలు వర్ణనాతీతం. గుళకరాళ్ళ, వర్షం పడితే నెలరోజులువరకు బురదలో ప్రయాణించాల్సిందే. మండలంలో ఉన్న చాల గ్రామాల పరిస్థితి ఇంతే. ఎన్నికల ముందు ఈ గ్రామానికి రహదారి వేయిస్తానని ఇచ్చిన హామీ నీటి మూటలుగా మారాయి. కోటబొమ్మాళి మండల కేంద్రాన్నికి వచ్చేందుకు ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు, ఆధికారులు స్పందించి గ్రామీణ రహదారులకు మర్మత్తులు చేయించాలని ఆయా పల్లెల ప్రజలు కోరుతున్నారు.

నాయకుని సంకల్పంతో ప్రజలకు మేలు జరగాలి : మంత్రి సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-మెళియాపుట్టి: నాయకుడు ఒక విషయంపై సంకల్పిస్తే ఆ సంకల్పంతో ప్రజలకు మేలు జరగాలని తెలియజేస్తూనే అది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఒక్కరికే సాధ్యమని పశుసంవర్ధక, పాడి పరిశ్రమభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. ఉద్దానం ప్రాంతీయులకు త్రాగునీటి సౌకర్యం కల్పించే నిమిత్తం 700 కోట్ల రూపాయలతో నిర్మాణ ప్రక్రియలో భాగంగా మెలియాపుట్టిలోనున్న మెగా వాటర్ డ్రింకింగ్ ప్రాజెక్టును బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఉద్దానం ప్రాంతంలో పర్యటన చేసినపుడు అక్కడ ప్రధానంగా కిడ్నీ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని తమను ఈ సమస్య నుండి పరిష్కరించాలని ఈ ప్రాంతీయులు పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డిని కోరేరన్నారు. ఆనాడే మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఒక సంకల్పం చేశారని ఆ సంకల్ప ఫలితమే నేడి ఉద్దాన మెగా వాటర్ డ్రింకింగ్ ప్రాజెక్ట్ అని ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు తెలిపారు. నాయకుని సంకల్పంతో ప్రజలకు మేలు జరగడంతో పాటు రాబోయే భవిష్యత్ తరాల వారికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఇచ్ఛాపురం, పలాస, పాతపట్నం నియోజక వర్గలలో ఉద్దానం ప్రాజెక్ట్ ద్వారా ఆయా గ్రామాలలో ఇంటింటి కుళాయిల ద్వారా త్రాగునీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేందుకు ఇంకా అదనంగా ఏమైనా నిధులు అవసరమైన గాని మంజూరుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భనలో మంత్రి అప్పలరాజుతో పాటు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ, స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి, టెక్కలి డివిజన్ సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాతృభూమి వైభవాన్ని ప్రపంచ దేశాల్లో చాటిచెబుతా

- కాలిఫోర్నియాకు ఎనర్జీ కమిషన్ చైర్మన్ గుండ శివ గంగాధర్

విశాలాంధ్ర-అరసవల్లి : మాతృభూమి గొప్పదనాన్ని దేశ విదేశాల్లో చాటిచెప్పే అరుదైన ఘనత తమకు లభించిందని, దీనికి కారకులు తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులేనని శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే తనయుడు కాలిఫోర్నియాకు ఎనర్జీ కమిషన్ చైర్మన్ గా ఇటీవల నియమింపబడిన గుండ శివ గంగాధర్ తెలియజేశారు. ఇటీవల ఆయన కాలిఫోర్నియా నుంచి భారత దేశానికి తన సొంత జిల్లా శ్రీకాకుళం నగరంలో గల అరసవల్లి లో తన స్వగృహంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేందుకులు తమకు ఒక ప్రత్యేక పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలకు భారత్ గొప్పదనాన్ని తెలియజేసేందుకు తమవంతు కృషి చేస్తున్నా మన్నారు. రాజకీయాల్లో ఎంతో నైతికత కలిగిన కుటుంబం నుండి వచ్చిన తాను విదేశాల్లో స్థిర పడి జన్మభూమి వైభవాన్ని తెలియజెప్పే భాగ్యం దొరికిందన్నారు . ఒక భరతమాత బిడ్డగా తమకు కాలిఫోర్నియా నగరానికి ఎంతో కీలకమైన ఎనర్జీ కమిషన్ చైర్మన్‌గా నియామకం పొందడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నారన్నారు. నాలుగు ఏళ్ల విరామం అనంతరం స్వదేశంలో అడుగు పెట్టేభాగ్యం లభించిందని స్వదేశంలో రాజకీయాలకు అతీతంగా ఎంతో మంది ప్రముఖులు స్వచ్ఛంధ సేవకులు వివిధ రాజకీయ పార్టీల నేతలు తమకు అపూర్వ స్వాగతం పలకడం జీవితంలో మరిచి పోలేని ఘటనగా ఆయన పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాల్లో నీతి నిజాయితీలకు నిలువెత్తు రూపంగా పేరుగాంచిన గుండ అప్పలసూర్యనాయణ, లక్ష్మి దేవి దంపతులకు తాను జన్మించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎనర్జీ అన్నది అమెరికాకే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రంగం కాబట్టి నిష్ణాతులైన శివగంగాధర్ భవిష్యత్తులో ఆ రంగంలో వారికీ ఉండే నైపుణ్యం లో మన దేశ అవసరాలకు కూడా అవసరం అవుతుందని అన్నారు. అనంతరం శ్రీకాకుళం నగరం అరసవల్లి తన స్వగృహంలో సీనియర్ జర్నలిస్ట్, జీ న్యూస్ ఎడిటర్ రత్నాల నరసింహ మూర్తి దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌చార్జ్ బుక్క యుగంధర్, శిమ్మ నరసింగరావు, మెండ గిరీష్, గోవింద, రాంబాబు, ఉంగటి రమణ, రామారావు తదితరులు ఉన్నారు.

ఓబిసిలో చేర్చాలని కేంద్ర ఎన్‌సీబీసీ చైర్మన్‌ను కలిసిన కుల సంఘ నేతలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : కళింగవైశ్య, సొండి, శిష్టకరణ, అరవల కులస్తులను ఓబీసీలో చేర్చాలని శ్రీకాకుళం జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడుతో కలిసి సంఘ నాయకులు బుధవారం ఢిల్లీలో కేంద్రవెనుకబడిన వర్గాలు, సామాజిక అభివృద్ధి (ఎన్‌సీబీసీ) చైర్మన్ హన్స్‌రాజ్ గంగారం ఆహిర్‌ను కలిసి వినతి ప్రతం అందజేశారు. న్యూఢిల్లీలో కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి కళింగవైశ్య, సొండి, శిష్టకరణ మరియు అరవల కులస్తులు ఈ కులస్తులకు అమలవుతున్న బీసీ రిజర్వేషన్లను కేంద్ర లిస్ట్ లో అమలు చేయాలని కోరుతూ ఆయా సంఘాల ప్రతినిధులు బోయిన గోవిందరాజులు, పీవి. రమణ, డబ్బీరు శ్రీనివాస్, కిరణ్, రత్నాల కాశీ విశ్వనాథ చౌదరి, బెహరా రాజారావు తదితర సభ్యులు కేంద్ర వెనుకబడిన వర్గాలు, సామాజిక అభివృద్ధి చైర్మన్‌ను పార్లమెంట్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. రిజర్వేషన్ల అంశాలపై వివరంగా ఆయనతో చర్చించారు. ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మాకు నివేదిక వచ్చిన వెంటనే కేబినెట్‌కు పంపుతానని చైర్మన్ హామీ ఇచ్చారని సంఘనాయకులు తెలిపారు. అలాగే రిజర్వేషన్ల సాధనకు తన శక్తి మేరకు కృషిచేస్తున్న పార్లమెంట్ సభ్యులకు కుల సంఘ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

జడివానలోనూ ఆగని నిత్యాన్నదాన సేవలు

విశాలాంధ్ర -శ్రీకాకుళం టౌన్ : కుండపోత వర్షాన్ని సైతం లెక్క చెయ్యకుండా, నిత్యన్నదాన సేవలు కొనసాగించటం వర్ణింపలేనిది. నగరంలో కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతి నిత్యం అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం విశాఖ పట్టణానికి చెందిన ఐవీఎస్ హర్ష తన జన్మదినం సందర్భంగా నగరంలో రాత్రి అన్నదానానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం కురిసిన వానలు సైత పక్కన పెట్టి, జడివానలో తడుస్తూ స్థానిక శ్రీకాకుళం పాత బస్‌స్టాండ్, జిల్లా పరిషత్, అరసవల్లి, ఏడు రోడ్ల కూడలిలో ఉన్న నిరు పేదలకు అన్నదాన వితరణ చేశారు. ఈసందర్భంగా దాతలు దయావతి, డా.గంగా ప్రియదర్శిని మాట్లాడుతూ అన్ని దానాలులో అన్నదానం గొప్పదని, శ్రీకాకుళంలో ప్రతి నిత్యం అన్న వితరణ సేవలు కోసం పలు పత్రికల ద్వారా తెలుసుకొని వచ్చామన్నారు. అహారాన్ని వృధా చెయ్యద్దని, మాకు తెలియజేస్తే పదిమందికీ పంచుతామని సేవా సభ్యులు తెలిపారు. వివరాలకు 8790944902, 9030132877 నంబర్లకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎస్ హర్ష తోపాటు, శ్రీకాకుళంలో నిత్యన్నదాన సేవకులు పాల్గొన్నారు.

దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర -మెళియాపుట్టి : ఇటీవల కాలంలో జరిగిన వివిధ దాడులకు సంబంధించి నిరసనగా వివిధ ఆదివాసీల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మణిపూర్ ఘటన, ఒంగోలులో దాడి గిరిజనులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మెలియాపుట్టి మూడు రోడ్ల కూడలి జంక్షన్ నుండి అంబెద్కర్ విగ్రహం వరకు కొవ్వత్తుల ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు రక్షణ లేకుండా పోతుందని దీనివల్ల సమాజంపై త్రీవ ప్రభావం పడుతుందని అనేక అంశాలు పై మాట్లాడారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘట నలు పునరావృతం కాకుండా సంబంధిత బాధ్యులను గుర్తించి శిక్షించాలన్నారు. కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమంలో ఆదివాసీసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరహాల కృష్ణారావు, ఆదివాసీ (గిరిజన) చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు సవర చొక్కారావు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీపురం కిరణ్, సహాయక కార్యదర్శి ఎస్. కూర్మారావు, మాధవ్, డి.ఎల్.వో అధ్యక్షులు ఎస్. కుమార్ సంఘ నాయ కులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

తెదేపాతోనే చేనేత కార్మికులకు మేలు

- నేతన్న నేస్తం ఒక బూటకం
- వైకాపా చేనేతలకు చేసింది శూన్యం
- తెదేపా రాష్ట్ర బీసీ పద్మశాలి సాధికార సమితి డైరెక్టర్ కూచెట్టి కాంతారావు ధ్వజం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : టీడీపీ హాయాయంలోనే చేనేతలకు న్యాయం జరిగేదని వైకాపా ప్రభుత్వం చేనేతలకు అన్యాయం చేస్తుందని తెదేపా రాష్ట్ర బిసి పద్మశాలి సాధికార సమితి డైరెక్టర్ కూచెట్టి కాంతారావు మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వం చేనేతలుకు నేతన్ననేస్తం పెట్టి ఆదుకుంటుందని బూటకపు మాటలులో మభ్య పెడుతున్నారని తెలిపారు. తెదేపా హయాంలో చేనేత కార్మికుడు చనిపోతే 60,000 రూపాయలు ఇన్సూరెన్స్, పథకం ప్రతీ ఆరు నెలలుకు 4000 రూపాయలు చొప్పున్న సంవత్స రానికి 8000 జీవనభృతి ఇచ్చేవారని అన్నారు. ప్రతీ చేనేత కార్మికుల ఇంట్లో ఇద్దరు పిల్లలుకు వారి డిగ్రీ చదువు వరకు 1200 రూపాయలు, స్కాలర్ షిప్, అనారోగ్య సమస్యలతో వైద్య చికిత్స పొందితే 15000 రూపాయలు, మెడికల్ హెల్త్ క్లైమ్, సబ్సిడి యార్న్, రిబేట్ క్లైమ్ అని సంవత్సరానికి మూడు సార్లు అందించేవారని తెలిపారు., ఆఫ్కోద్వారా వస్త్రాలు కొనుగోలు సులభం అయ్యేదని, తద్వారా చేనేత సంఘాలు అభివృద్ధి చెంది ఆర్థికంగా పరిపుష్టమై చేనేత కార్మికులకు కష్టాలు తీరేవని అన్నారు. ఇలా చేనేతల ఆకలి కష్టాలను తీర్చేవారని తెలిపారు కానీ వైకాపా ప్రభుత్వం మగ్గం ఉన్నవారికి మాత్రమే నేతన్న నేస్తం ఇస్తుందని చేనేత కమ్యూనిటీ హాలులో మగ్గం నేస్తున్న వారిని ఆదుకోవట్లేదని అన్నారు. రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షలమంది చేనేత ఉంటే ఈ ప్రభుత్వం కేవలం 80,686 మందికి మాత్రమే నేతన్నలుగా గుర్తించడం బాధాకరమని అన్నారు.

నందివాడ సచివాలయ సిబ్బంది వైఖరిపై ఎంపీడీవో ఆగ్రహం

విశాలాంధ్ర-పొందూరు : ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలు పలికి, సచివాలయ పని వేళల్లో సిబ్బంది హాజరు కాకుంటే ఉపేక్షించేది లేదని ఎంపీడీవో సీపాన హరి హరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. నందివాడ సచివాలయ సిబ్బంది సమయానికి రావడం లేదని కొంతమంది గ్రామస్తులు ఫోనులో బుధవారం 10.45 నిముషాలకు ఫిర్యాదు చేస్తారు. దీంతో 11 గంటలకు ఎం పీడీవో సచివాలయాన్ని ఆకస్మిక తనకీ చేసారు. ఈసమయంలో కార్యదర్శి మోహన్ తప్ప మిగిలిన సిబ్బంది ఎవరూ కార్యాలయానికి రాలేదు. అంతవరకూ సుమారు 15 మంది కార్యాల యానికి వచ్చిన ఆర్జీదారులు సిబ్బంది కోసం ఎదురు చూస్తున్నారు. సిబ్బంది కోసం వేచి చూసిన సిబ్బంది 11.10 గంటలు తరువాత హాజరుకావడంతో సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తారు. ఇంత నిర్లక్ష్యమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తారు. మరో సారి కార్యాలనికి తనికీ చేస్తానని సమయానికి రానివారిపై తీవ్ర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ముగిసిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

విశాలాంధ్ర -సంతబొమ్మాళి : సంతబొమ్మాళి ఎంపీయూపీ పాఠశాలలో యోగ, పాఠశాల ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు, యూట్యూబ్ లైవ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి మరియు టోఫెల్ ఇంగ్లీష్ కార్యక్రమాలకు సంబంధించిన శిక్షణ రెండు రోజులపాటు జరిగింది. ఉపాధ్యాయులకు అందించారు. ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా ఒకటి రెండు తరగతులకు ఏ విధంగా పాఠ్యాంశ బోధన చేయాలో మోడల్ లెసన్ రూపంలో ఎంఈఓ స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ అబ్జర్వేషన్లో మోడల్ లెసన్స్ లెసన్స్ ప్లాన్స్ ఆధారంగా బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు జలుమూరు చిన్నవాడు, అర్జునుడు స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బరాటం కామరాజు, సెక్రెటరీ రామారావు, అసిస్టెంట్ సెక్రటరీ లఖినాన వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.